# వ్యవసాయ పనులు

1. రైతు మొట్ట మొదటిసారిగా చేసిన సాగుపని?
జ. దుక్కిదున్నడం

2. ఒకే విధంగా నారు వేయడానికి ఉపయోగపడే సాగుపని ?
జ. భూమిని చదును చేయడం

3. భూమిని చదును చేయడానికి ఉపయోగించే పరికరం ?
జ. చదును పలక

4. దుక్కి దున్నడానికి ఉపయోగించే పనిముట్టు ?
జ. నాగలి

5. నాగలితో దున్నినప్పుడు ఏర్పడే చాలు ఆకారం ?
జ. 'వి'(V) ఆకారం

6. విత్తనాలు విత్తేముందు వాటిని వదలుగా అల్లిన సంచుల్లో ఎన్ని గంటలు నానబెడతారు?
జ. 24 గంటలు

7. విత్తనాలు విత్తడానికి ఉపయోగించే ఉత్తమ పద్ధతి?
జ. బ్రాడ్ కాస్టింగ్ పద్ధతి

8. బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతితో ఏ విత్తనాలు చల్లుతారు?
జ. పప్పులు, వేరుశనగ గింజలు

9. విత్తనాలు విత్తడానికి, ఎరువులు వేయడానికి ఉపయోగించే పరికరం?
జ. మడ్ల గొర్రు

10. కలుపు తీయడంలో పద్ధతులేవి?
జ. 1. భౌతిక పద్ధతి 2. రసాయన పద్ధతి

11. కలుపు మొక్కలను ఏరివేసే భౌతిక పద్ధతులేవి?
జ. చేతితో పెరికివేయడం, దున్నడం, కత్తిరించడం, కాల్చివేయడం

12. కలుపు మొక్కలను నాశనం చేసే రసాయనాలను ఏమంటారు?
జ. గుల్మనాశకాలు లేదా హెర్బిసైడ్స్

13. గుల్మనాశకానికి ఉదాహరణ?
జ. 2,4-డైక్లోరో ఫీనాక్సీ అసిటికామ్లం

14. పంట మార్పిడి విధానం?
జ. జీవ క్రియా విధానం

15. కలుపు మొక్కల సహజ శత్రువులైన కీటకాలను ప్రవేశపెట్టి కలుపు మొక్కలను నాశనం చేసే విధానం?
జ. జీవక్రియా విధానం

16. కాలువలు లేదా బోదెల ద్వారా పొలాల్లోకి నీటిని పారించడాన్ని ఏమంటారు?
జ. నీటి పారుదల

17. పొలం అంతా నీరు చిమ్మడం ద్వారా తడిపే పద్ధతిని ఏమంటారు?
జ. స్ప్రింక్లర్ నీటిపారుదల పద్ధతి

18. ఉపరితల నీటి పారుదల పద్ధతిని ఏ మొక్కలకు ఉపయోగిస్తారు?
జ. వరిమొక్కలు

19. చాళ్ల నీటి పారుదల పద్ధతిని ఏ మొక్కలకు ఉపయోగిస్తారు?
జ. చెరకు, కూరగాయలు

**20. నేలలో మొక్కలకు లభించని పోషక పదార్థాలు ?**

జ. కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్

**21. రసాయనిక ఎరువులు ?**

జ. అమ్మోనియం సల్ఫేట్, పొటాషియం సల్ఫేట్, యూరియా

**22. సహజ ఎరువులు ?**

జ. పశువుల పేడ, ఎండిన గడ్డి(చీకిపోయిన గడ్డి)

**23. 'పచ్చిరొట్ట'లో వాడే పదార్థాలు?**

జ. పచ్చి రొట్ట = పేడ+ చీకిపోయిన గడ్డి + మొక్క భాగాలు

**24. పచ్చి రొట్ట తయారుచేయడానికి ఉపయోగించే మొక్కలు?**

జ. జనుము, పప్పు ధాన్యాలు, అవిసె మొక్కలు

**25. పచ్చి ఎరువు తయారు చేయడానికి ఉపయోగించే మొక్కలు?**

జ. చిక్కుడు వంశ మొక్కలు

SAKSHI